నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
మంగళవారం
30, జులై, 2025

## ఆగస్టు 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**అనంతపురం జూలై 29 నవభూమి :** జిల్లా వ్యాప్తంగా 2025 ఆగస్టు 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు డా. ఈ బి దేవి , జిల్లా వైద్య ఆరోగ్యాధికారి, అనంతపురం తెలిపారు. ఇది ప్రతి ఏడాది రెండు విడతలుగా దేశవ్యాప్తంగా నిర్వహించబడే ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలలో ఒకటి.కార్యక్రమ ఉద్దేశ్యం:1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో అంతర్గత నలిపురుగుల వల్ల కలిగే పోషక లోపాలు, రక్తహీనత, అభ్యాసంలో వెనుకతనం, బలహీనతను నివారించడం వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం.లక్ష్యం -మొత్తం పిల్లల సంఖ్య: 5,99,852 (1 నుండి 19 సంవత్సరాల వయస్సు గలవారు) మాత్రల పంపిణీ జరగబోయే కేంద్రాలు:ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలుజి అంగన్వాడి కేంద్రాలు పాఠశాలకు వెళ్లని పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తారు.ఆల్బెండాజోల్ మాత్రల వయస్సు ప్రామాణికత:1-2 సంవత్సరాల పిల్లలకు:సగం మాత్ర (200 ) - పగలగొట్టి పొడి రూపంలో నీటితో కలిపి ఇస్తారు.2-19 సంవత్సరాల వయస్సు పిల్లలకు:భోజనం తరువాత పూర్తిగా ఒక మాత్ర (400 ఎం జి,నోటి ద్వారా ఇవ్వబడుతుంది. అన్ని విద్యాలయాల్లో చేతులు కడుక్కోవడం, శారీరక శుభ్రతపై అవగాహన కల్పించబడుతుంది. మాప్-అప్ డే (మరల ఇచ్చే రోజు): ఆగస్టు 20, 2025 - మొదటి విడతలో మాత్ర తీసుకోలేని పిల్లలకు మళ్ళీ అవకాశం కల్పించబడుతుంది.ప్రజలకు విజ్ఞప్తి:ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పూర్తిగా సహకరించాలని జిల్లా వైద్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఒక్క ఆల్బెండజోల్ మాత్రతో:రక్తహీనత నివారణ పోషక లోప నివారణఅభ్యాస సామర్థ్యం మెరుగుదల చిన్నారుల ఆరోగ్య భద్రత డిఎంహెచ్వో సందేశం:ఞ "ఒకే ఒక్క ఆల్బెండాజోల్ మాత్రతో పిల్లల్లో నలిపురుగుల కారణంగా వచ్చే అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ప్రతి తల్లి తండ్రి ఈ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి." డా.ఈ బి దేవి,జిల్లా వైద్య మ ఆరోగ్యాధికారి, అనంతపురం..వివరాలకు సంప్రదించండి:డా. జి. నారాయణ స్వామి జిల్లా నిర్వహణ అధికారి - ఆర్ బీ ఎస్ కె ,ఎన్ సి డి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం, అనంతపురం.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ అస్మా





**ఆత్మకూరు: నవభూమి జూలై 29** విద్యార్థులు, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ అస్మా తెలిపారు.మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రేసిడెంటల్ గర్ల్స్ హాస్టల్ ను సిబ్బంది తో కలిసి విజిట్ చేశారు.డెంగ్యూ మాసోత్సవాళ్ళల్లో బాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. డెంగ్యూ, చికెన్ గున్య, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు వంటి కీటక జనిత వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .వ్యక్తిగత శుభ్రత చాలా అవసరం అన్నారు .ఆత్మకూరు అర్బన్ పీహెచ్సీ వైద్యులు అస్మా విద్యార్థులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. హాస్టల్ పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని దోమ వృద్ధికి నిరోధకంగా చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమాన్ని నిబద్ధతతో పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్.రమ్యశ్రీ , ఎం పి హెచ్ ఈ ఓ సుధాకర్,ఎం పి హెచ్ ఎ మేల్ రవీంద్ర రెడ్డి ,ఏఎన్ఎం లు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

### నిబంధనలు పాటించని వ్యాపారులు

### పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు





**ఆత్మకూరు నవభూమి జులై 29 :** ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఐద్వా మహిళా సంఘం ,సిపిఐ, సిపిఎం నాయకులు కోరారు. ఆత్మకూరులో నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మ కాలపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో మీన మేషాలు లెక్కిస్తున్నారని, వారు ఆరోపించారు. ఆమేరకు వారు స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వినత పత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపించారు. బెల్ట్ షాపుల విషయం సంబంధిత అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదన్నారు. మద్యం వ్యాపారుల కనుసన్నలలో సంబంధిత అధికారులు పని చేస్తున్నారా అన్న విషయం అర్థం కావడం లేదన్నారు. ఇకనైనా అక్రమ మద్యం అమ్మకాలపై నియంత్రణ లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బీమా రూ.4.75 లక్షలలు అందచేత

**ఎమ్మిగనూరు, జులై 29 (నవభూమి):** పట్టణంలోని అనారోగ్యంతో మృతి చెందిన గొల్ల అనిల్(48) భార్య జి. ఉమకు రూ. 4.75 లక్షల ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా మొత్తాన్ని ఆదోని బ్రాంచ్ మేనేజర్ సీఆర్. రామానుజమ్ మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్సు ఆదోని బ్రాంచ్ మేనేజర్ సీఆర్.రామానుజమ్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన గొల్ల అనిల్ 2023లో కేవలం రూ. 5 వేలు చెల్లించి సరళ స్వధన్ పాలసీ తీసుకున్నాడని తెలిపారు. గొల్ల అనిల్ ఆనారోగ్యంలో 2024 మార్చి 1వ తేదిన మృతి చెందాడని చెప్పారు. మృతుడు చేసి రూ.5 వేల పాలసీకి ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్కు మొత్తం రూ.4,75,000 బీమా చెక్కు భార్యకు అందచేయటం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరికి కుటుంబానికి అండగా ఉండేందుకు ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించుకుంటే మంచిదని పేర్కొన్నారు. మేనేజర్తో పాటు ఇన్సూరెన్స్ సిబ్బంది మాలముని, వెంకటేష్, చంద్ర తదితరులు ఉన్నారు.



### బెయేర్షెబా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో

## 40 బ్రాంచ్‌లలో ఉపవాస పండుగలు

- క్రైస్తవులతో సందడిగా మారిన వీరభద్రపురం, జగన్నాధపురంలో ఉపవాస పండుగలు
- ప్రముఖ దైవజనులు బ్రదర్ సాల్మన్ రాజు ప్రత్యేక ప్రార్థనలు





**దెందులూరు జులై 29 నవభూమి** రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక సేవ, వృద్ధాశ్రమం, అనాథాశ్రమాలు నిర్వహిస్తూ అనేక మందిని సన్మార్గంలో నడుపుతూ ఇరుగుపొరుగు వానికి సహాయం చేస్తూ,ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు యందు భయభక్తులు కలిగి ఉండాలని ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్గంలో దేవునికి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని తెలియజేస్తూ ప్రముఖ దైవజనులు బ్రదర్ కే సాల్మన్ రాజు నిరంతరం ఆధ్యాత్మిక సేవలో కొనసాగుతున్నారు. దెందులూరు మండలం సోమవారపు పాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం, జగన్నాధపురం, సత్రంపాడు చింతలపల్లి తాళ్ల గోకవరం గోపవరం రంగంపేట, తో పాటు సుమారుగా 40 ఆధ్యాత్మిక ప్రార్థన మందిరంలో బెయేర్షెబా ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు బ్రదర్ కే సల్మాన్ రాజు అన్నారు.

బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు మంగళవారం ఉపవాస పండుగలు గత నెల జూన్ 27 తారీకు నుండి ఆగస్టు 15 వరకు ఏలూరు ప్రార్థనా మందిరం నందు జరుగ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉపవాస పండుగలకు కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ దైవజనులు బ్రదర్ సురేష్ బాబు, వైజాగ్ కు చెందిన దైవజనులు టీ జెఫన్యా శాస్త్రి, హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖ దైవజనులు ఎం దేవదాసు, బ్రదర్ కే సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సంఘస్థుల కొరకు గ్రామస్తుల కొరకు యువత కొరకు అన్ని రకాల ప్రజల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఏలూరు జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్రైస్తవ విశ్వాసులతో పాటు అనేకమంది దైవజనులు పాల్గొన్నారు. ఈ పండుగలలో వాక్యోపదేశం చేయించి రోగుల కొరకు వ్యాధిగ్రస్తుల కొరకు సమస్యల్లో ఉన్న వారి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు దూరప్రాంతాల నుంచి వచ్చి వారు కొరకు వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయించారు. ఈ వేడుకల గురించి బ్రదర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనే మంచి మార్గం వెళ్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఆశ నోడల్ ఆఫీసర్స్ మీటింగ్ కిల్కారి సేవలపై సమీక్ష






**దెందులూరు జులై 29 నవంబర్ :** ఈ రోజ లో జరిగిన ఆశ నోడల్ ఆఫీసర్స్ మీటింగ్ లో కిల్కారి సేవలు పై రివ్యూ జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి %ణతీ%. పీ.జే.అమృతం గారు మాట్లాడుతూ కిల్కారి కాల్స్ వచ్చినపుడు పూర్తిగా సమాచారని వినే గర్భిణీలు, బాలింతలు సంఖ్య పెరగాలి అని చెప్పారు. దీని కోసం %ంబజూవతీజఱ-ంశీతీం% అందరూ డైలీ ఫాలో అప్ చేయాలి మరియు కిల్కారి కాల్స్ యొక్క ప్రాముఖ్యత గురించి గర్భిణీలు, బాలింతలుకు తెలియ చేయాలి. బాగా తక్కువ గ పెర్ఫార్మన్స్ ఉన్న %ూ౧ఎజ% ల రివ్యూ చేసి ఇంప్రూవ్ కావాలని తెలియ చేసారు.కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ను గర్భిణీలు, బాలింతలు కొరకు ప్రవేశం పెట్టటం జరిగింది. గర్భిణీ 4 వ నెల మొదలుకొని బిడ్డ వన్ ఇయర్ ఐయే వరుకు కిల్కారి కాల్స్ వస్తాయి. వాయిస్ కాల్స్ వారినికి ఒక సారి వస్తాయి 2 నిమిషాలు లోపు ఉంటుంది,వచ్చి తల్లీ బిడ్డ ల ఆరోగ్య క్షేమ సమాచారిని అందచేస్తూది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ లి01244451660లి , ఈ కాల్ నెంబర్ ని గర్భిణీ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్ల అయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారు. ఒక వెళ్ళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చు. ఆశ నోడల్ ఆఫీసర్స్ అందరూ మీ %ూ౧ఎజ% పరధి లో ఉన్న గర్భిణీలు, బాలింతలు కు ఆశ/%ూచీవీ% లు ద్వారా కిల్కారి గురించి అవగాహన కలిపించాలి మరియు వాళ్ళ మొబైల్ లో కిల్కారి నంబర్స్ సేవ్ అయి ఉండాలి అప్పుడు మాత్రమే కాల్ వచ్చినపుడు ఎత్తి వినగాలుగుతారు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగి%శీ%చుకోవాలిని కోరటం జరిగింది. జిల్లా లో కిల్కారి లిసనార్షిప్ ఇంప్రూవ్ లో బాగా పనిచేసిన ఆశలు కు గిఫ్ట్ డిస్ట్రిబ్యూషన్ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి %ణతీ%. పీ జే.అమృతం. గారు,డి పీ హెచ్ యన్ ఓ జ్యోతి గారు, డీ సి యం వెంకట్ గారు కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ బి రాజు , ఆశా నోడల్ ఆఫీసర్స్ అందరూ పాలుగోన్నారు.

### నేడు జిల్లాలో రాష్ట్ర గృహనిర్మాణశాఖమంత్రి

## కొలుసు పార్థసారథి పర్యటన

- సుపరిపాలనలో తొలిఅడుగు"కార్యక్రమంలో ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్రబాబుతో పాల్గొననున్న మంత్రి పార్థసారథి
- అనంతరం గృహనిర్మాణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించనున్న మంత్రి



**అనంతపురం, జులై 29 నవభూమి బ్యూరో :** ఈనెల 30వ తేదీన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో పాటు మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొననున్నారు. మంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఈనెల 30వ తేదీన ఉదయం 6 గంటలకు కర్ణాటకలోని బెంగళూరు నుంచి బయలుదేరి లేపాక్షి, మడకశిర, పావగడ మీదుగా ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే రెసిడెన్సికి మంత్రి చేరుకుంటారు.అనంతరం ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే రెసిడెన్సి నుంచి బయలుదేరి 10:35 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి చేరుకుని 10:45 గంటల వరకు మంత్రి స్వామి వారిని దర్శనం చేసుకుంటారు.తదనంతరం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం నుంచి బయలుదేరి ఉదయం 10:50 గంటలకు వాల్మీకి సర్కిల్ కి చేరుకొని అక్కడ 11 గంటల వరకు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొంటారు.ఆ తరువాత అక్కడ నుంచి బయలుదేరి 11:05 గంటలకు పట్టణంలోని పాత బస్టాండ్ కి చేరుకొని మౌలిక సదుపాయాల పనులకు పునాది రాయి వేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.అనంతరం 11:15 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 11:20 గంటలకు ఎమ్మెల్యే రెసిడెన్సికి చేరుకుంటారు.అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11:20 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని చాపిరి గ్రామంలో నిర్వహించే "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ టి.డి.పి." కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొంటారు.ఈ కార్యక్రమం తర్వాత మధ్యాహ్నం 1 గంట నుంచి 01:30 గంటల వరకు పార్టీ క్యాడర్ సమావేశానికి మంత్రి హాజరవుతారు.మధ్యాహ్నం 01:30 గంటల వరకు 02 గంటల వరకు రిజర్వు టైం కేటాయించారు.మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 03:30 గంటల వరకు గృహనిర్మాణ కార్యక్రమంపై మంత్రి సమీక్షిస్తారు.మధ్యాహ్నం 03:30 గంటల కళ్యాణదుర్గంలోని ఎమ్మెల్యే రెసిడెన్సీ నుంచి బయలుదేరి పావగడ, మడకశిర, లేపాక్షి మీదుగా మంత్రి బెంగళూరుకి బయలుదేరా వెళ్తారు.

## హెలిప్యాడ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన 'ఆదాల'

**నెల్లూరు,జులై 29,(నవభూమి):** :జులై 31వ తేదీ నెల్లూరు విచ్చేయుచున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లల్లో భాగంగా నిర్మించనున్న హెలిప్యాడ్ నిర్మాణ స్థలాన్ని నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి,పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు,వైయస్ జగన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్,ఎమ్మెల్సీ తలసిల రఘురాం,జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్,మాజీ ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి,కిల్లివేటి సంజీవయ్య,విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి,పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి,మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజిత రెడ్డి,ఇతర పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మంగళవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు.వెంకటాచలం మండలం,చెముడుగుంట గ్రామ శివారు ప్రాంతంలోని జిల్లా కేంద్ర కారాగారం(జిల్లా సెంటర్ జైల్)సమీపంలో నిర్మించనున్న హెలిఫ్యాడ్ నిర్మాణ స్థలాన్ని మాజీ ఎంపీ ఆదాల పార్టీ నాయకులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,పాశం శ్రీనివాస్,సిహెచ్ హరిబాబు యాదవ్,ఏసునాయుడు,జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి,లంకా రామశివారెడ్డి,కొండేటి నరసింహారావు,స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ మొయిండ్దీన్,షేక్ హంషీద్ ఆలీ,షేక్ షబ్బీర్, మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు,షేక్ కరీంల్లా,బెల్లంకొండ వెంకయ్య,నాని, సాజిద్,తదితరులు ఉన్నారు.



## హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

మేయర్ మహమ్మద్ వసీం విమర్శ





**అనంతపురం జూలై 29 నవభూమి :** గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని 32వ డివిజన్ పరిధిలో నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని విమర్శించారు. ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమన్నారు. కూటమి వైఫల్యాలను ఇంటింటా ఎండకడతామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తోందన్నారు.వైసీపీ పాలనలో 32వ డివిజన్ పరిధిలోనే రూ 1.5కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వంలో అభిరుద్ధి ఊసే లేదని విమర్శించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,శ్రీనివాసులు,వైసీపీ నాయకులు దాదా ఖలందర్,భరద్వాజ్, కాకర్ల శీనా,శోభ,ఉషా, కుమార్,కిరణ్,సంతోష్, సుకుమార్,అశోక్, పెన్నోబిలేశు,జయరాం, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి





**పుల్లలచెరువు-నవభూలి:** పుల్లలచెరువు మండలంలో మంగళవారం తెల్ల గట్ల , ముటకుల , మర్రి వేముల గ్రామాలలో సిపిఐ రాష్ట్ర మహాసభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గురునాథ మాట్లాడుతూ . శతజయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 25 వరకు జరుగు సభలను పాల్గొని జయప్రదం చేయాలని. నిరంతరం ప్రజా ఉద్యమాల్లో పాల్గొని బడుగు బలహీన వర్గాల ప్రజా శ్రేయసు కోసం పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఎంతో వైభవంగా జరిగే ఈ రాష్ట్ర మహాసభల్లో కవులు, మేధావులు, విప్లవ కార్లు, జిల్లా.రాష్ట్ర. జాతీయ సిపిఐ ప్రతినిధులు, వంద రకాల కళారూపాలతో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గుంటూరు శ్రీనివాసరావు చారి, ముటు కుల శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మర్రి వేముల శాఖ కార్యదర్శి కంచర్ల గురవయ్య గౌడ్, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు ,

## మాడుగులలో పర్యటించిన కలెక్టర్ విజయ్ కృష్ణన్



**మాడుగుల జులై 30 నవభూమి:** మండల లోని ముకుంద పురం గ్రామం లో మంగళవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో పారిశు ధ్య పనులను పరిశీలించారు.గ్రామంలో పారిశుధ్య పనులు మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.అలాగే సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి మరింత చురుకుగా పని చేయాలని సూచించారు.అనంతరం సచివాలయాన్ని పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యే విధంగా చూసుకోవాలని సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పివికెకే ఐటీ సివిల్ విద్యార్థులకు ప్రఖ్యాత నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీలో ఉద్యోగాలు

**అనంతపురం, జూలై 29నవభూమి :**అనంతపురంలోని పివికెకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ విభాగానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రఖ్యాత నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొందారు. కంపెనీ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా వీరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులు 'గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజినీర్' హోదాలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల్లో పనిచేసే అవకాశాన్ని పొందారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ. 4.5 లక్షలు ఇవ్వబడుతుందన్నారు. అంతేకాకుండా, ఆహారం, వసతి వంటి సదుపాయాలను కూడా కంపెనీ కల్పిస్తుందని వివరించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారు. ఈ ప్రక్రియను హెచ్.ఆర్ మేనేజర్ విష్ణు ప్రసాద్ నడిపారు. నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ దేశంలోనే అగ్రగామి సివిల్ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది. బ్రిడ్జులు, హైవేలు, మల్టీ-స్టోరీ భవనాలు, వాటర్ ప్రాజెక్టులు వంటి అనేక రంగాల్లో తమ ప్రాజెక్టుల ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతోంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. భాను కిరణ్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రపంచ స్థాయిలో వెలుగులోకి తేవడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంస్థలతో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇండస్ట్రీ ఓరియెంటెడ్ శిక్షణలు, సర్టిఫికేషన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పాఠశాల తనిఖీ చేసిన యంఈఓ



**పుల్లలచెరువు నవభూమి :**పుల్లలచెరువు మండలంలోని మానేపల్లి లో ఉమామహేశ్వర ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎండి ఖాసిం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, సామర్థ్యాలు పరిశీలించారు హాజరు పక్కగా ఉండాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పక్కాగా అమలు చేయాలని, పాఠశాల రికార్డులు పక్కాగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు. మరియు ఉపాధ్యాయులను సూచించారు

## మైనర్ బాలికపై ఉపాధ్యాయుడు దుష్ప్రవర్తన హేయమైన చర్య

### రాష్ట్ర కాంగ్రెస్ లిబరేషన్ పార్టీ మహిళా కన్వీనర్. ఐశ్వర్య



**అమలాపురం జూలై 30. నవభూమి:** రాయవరం గ్రామంలో 9వ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై ఉపాధ్యాయుడు చేపట్టిన దుష్ప్రవర్తన హేయమైన చర్య అని రాష్ట్ర లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళాకన్వీనర్ బొజ్జాఐశ్వర్య అన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్న ట్టు ఆమే పేర్కొన్నారు. ఈ మేరకు బాధ్యతాయుతమైన వ్యక్తి గా రాయవరం పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వారికి లేఖ వ్రాసి నట్టు ఆమే తెలిపారు. ఒక ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ షాజీ జయరాజ్ ఆ బాలికపై తీవ్రమైన మరియు కలతపెట్టే నేరానికి పాల్పడ్డారని, ఇది ఆమె శారీరక మరియు మానసిక శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేసిందని ఇటువంటి చర్యలు నైతికంగా తప్పు మాత్రమే కాదు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ పోక్సో చట్టం, 2012 ప్రకారం తీవ్రమైన నేరం గా పరిష్కరించాలని చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని ఆమే పేర్కొన్నారు. ఒక విద్యా సంస్థలో అధికార స్థానంలో ఉన్న వ్యక్తి ఒక బాలికను ఈ విధంగా దోపిడీ చేయడం దిగ్భ్రాంతికరం మరియు సిగ్గుచేటని ఆమే అన్నారు. పోక్సో చట్టం మరియు ఐ పి సి లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని మరియు బాధితురాలికి వైద్య, చట్టపరమైన మరియు మానసికంగా పూర్తి మద్దతు లభించేలా చూడాలని ఆమే లేఖలో ప్రస్తావించారు. పిల్లలకు హాని కలిగించే ధైర్యం చేసే ఇతరులకు ఇది బలమైన సందేశంగా ఉపయోగపడేలా ఫోక్సో చట్టం కింద నిందితులను కఠినంగా శిక్షించాలని ఆలస్యం లేకుండా న్యాయం జరగేలా చూడాలని భివిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కనువిప్పు కలిగే లా ఉండాలని ఆమే కోరారు.

## భారత్ పెట్రోలియం ప్యూయల్స్.ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆనందరావు దాట్ల బుచ్చిరాజు



**ఉప్పలగుప్తం (నవభూమి) :**అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, గొల్లవిల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి శ్రీనివాస ప్యూయల్స్ భారత్ పెట్రోలియం రిటైల్ అవుట్ లెట్ నూతన వ్యాపార ప్రారంభోత్సవానికి హాజరై యాజమాన్యానికి అభినందనలు తెలియజేసిన, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,ముమ్మడివరం ఎమ్మెల్యే. దాట్ల బుచ్చిబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జొన్నాడదుర్గ చిన్ని, ఎంపీటీసీ సభ్యురాలు ధోనిపాటిబాలమ్మ,, సొసైటీ అధ్యక్షులు ఎం బాలకృష్ణ,మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మినారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు అరిగెల నానాజీ,అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బయి వెంకన్న, టీడీపీ నాయకులు నల్లా చిట్టిబాబు, గొల్లకోటి దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## విజయానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసిన జిల్లాఎస్పీ



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ని మంగళవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసినారు. బాపట్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ని మంగళవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు .

### ఘనంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు

## జిజ్జువరపు రవి ప్రకాష్ జన్మదిన వేడుకలు

◆ వందలాదిమంది దళిత సేన నాయకుల ఆధ్వర్యంలో రవి ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు





**దెందులూరు జులై 29 నవభూమి:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దళితుల అభివృద్ధి సంక్షేమంతో పాటు విద్యా, వైద్యం, మౌలిక వసతులు కల్పన, ప్రజలకు, వెనుకబడిన వర్గాలకు సేవ చేసేందుకు దళిత సేనను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్న దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పలువురు దళిత సేన రాష్ట్ర మరియు జిల్లా నాయకులు అన్నారు. మంగళవారం ఏలూరులోని జిల్లా పరిషత్ సమీపంలోని మహిళల క్లబ్ ప్రాంగణంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజువరపు రవి ప్రకాష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దళిస్తేన జిల్లా కార్యదర్శి లక్క పాము చంటి, నాయకులు స్టాలిన్, బొల్లా రవి, సిరి మోహనరావు,దళిత సేన గౌరవ అధ్యక్షులు మాణిక్యాలరావు , తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి పెద పాటి యేసు రత్నం మరియు నల్లజర్ల మండలం దళిత సేన అధ్యక్షులు దొండపాటి సువర్ణ రాజు , ఉపాధ్యక్షులు ఇల్లందుల ఏసు అధ్యక్షతన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవిప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి రవి ప్రకాష్ కు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెనుకబడిన వర్గాల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తున్న దళిత సేన జెండాను దళిత సేన జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ దళిత సేన ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల హక్కులను సాధించుటకు మరియు వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వారికి అందే విధంగా పోరాటం చేస్తుంది అని మరియు అంబేద్కర్ జగజీవన్ రామ్ జ్యోతిగా పూలే ఆశయ సాధనలో పనిచేస్తుందని అదేవిధంగా రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలను అనగా కాలువల నిర్మాణం రోడ్ల నిర్మాణం చేసి త్రాగటానికి మంచినీటి వసతి కల్పించి వీరి జీవన ప్రమాణాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో దళిత సేన కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశంలో బిజెపికి అత్యంత ప్రజాదరణ

◆ బిజెపి నేతలు కొనకొండ్ల రాజేష్, సంధి రెడ్డి శ్రీనివాసులు, కణంపల్లి చిరంజీవి రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి

◆ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నేడు అనంత జిల్లాలో పర్యటన

◆ భారతదేశానికి నరేంద్ర మోడీ ఓ బ్రాండ్ అంబాసిడర్



**అనంతపురం జూలై 29 నవభూమి బ్యూరో :**భారత దేశంలో బిజెపి పార్టీకి అత్యంత ప్రజాదరణ ఉందని దేశంలోని దాదాపు 20 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది. కోట్ల సంఖ్యలో బిజెపి పార్టీకి కార్యకర్తలు ఉన్నారని అభిమానులు ఉన్నారు. దేశంలో 3 సార్లు ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉంటూ, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నరేంద్ర మోడీ ఈ దేశానికి ఒక బ్రాండ్ అంబాసిడర్ అని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నేత కణంపల్లి చిరంజీవి రెడ్డి, బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి లు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూఈ నెల 30 వ తేది బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పీ వీ ఎన్ మాధవ్ అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత పీ వి యన్ మాధవ్ మొదటిసారి అనంతపురం జిల్లా పర్యటనకు ఈ నెల 30 వ తేది విచ్చేస్తున్నారు. బుధవారం ఉదయం 6.30 గంటల నుంచి అనంతపురం నగరంలో సాయంకాలం 8.00 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో వారు పాల్గొంటారని మొదట ఉదయం 6.30 గంటల నుండి 7.30 గంటలకు వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని అన్నారు. ఉదయం 10 గంటలకు అనంతపురం జిల్లా వాసి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుని యర్రమల్ల కొండప్ప గారి విగ్రహానికి పూలమాలలు వేస్తారని, తరువాతఉదయం 10.30 గంటలకు జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల శోభాయాత్ర, స్థానిక కృష్ణ కళామందిరం నుంచి లలితా కళా పరిషత్ వరకు శోభ యాత్రలో పాల్గొని, లలితా కళా పరిషత్ ఫంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని, తర్వాత సాయంత్రం నాలుగు గంటలకి పత్రిక విలేకరులతో చిట్ చాట్ ఉంటుందని, సాయంకాలం 6.00 గంటలకు అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్లో మేధావుల సదస్సు కార్యక్రమం పాల్గొని రాత్రి 8 గంటలకు భోజనం తదనంతరం సత్యసాయి జిల్లా కు వెళతారని వారు తెలిపారు. బిజెపి ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే బిజెపి ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విద్యార్థి దశనుండే ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని పోరాటం చేయడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ కార్యకర్తకు కూడా పెద్దపీట వేస్తుందని ఒక కార్యకర్త బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ పనిచేశారని రెండు మార్లు ఎమ్మెల్సీ అయ్యారని అన్నారు. ప్రస్తుతం పివిఎన్ మాధవ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా అయిన తర్వాత తొలిసారిగా అనంతపూర్ జిల్లాలో పర్యటిస్తున్నారన్నారు. కావున బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పి వి ఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేత కణంపల్లి చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఒక ఛాయ్ వాలా నుండి దేశ అత్యున్నత పదవి అయినా ప్రధానమంత్రి స్థాయికి ఎదగడం గర్వకారణం అన్నారు. గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడుసార్లు పని చేశారని ప్రస్తుతం 11 సంవత్సరాల నుంచి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. భారతదేశాన్ని ప్రపంచ పటంలో తీసుకెళ్లిన ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడారు. బిజెపి పార్టీలో వారసత్వ రాజకీయాలు ఉండవని సామాన్న వ్యక్తిని కూడా ఉన్నత పదవులకు తీసుకెళ్లిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ బిజెపి పార్టీ రెపరెప లాడుతోందన్నారు. బిజెపి పార్టీకి అత్యంత ప్రజాదరణ కలిగిన పార్టీ అన్నారు. ఆ పార్టీలో తాము ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లలిత్ కుమార్, ఓలేటి రత్నమయ్య, వెంకటేశ్వర రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జూటూరు సోమయ్య, జిల్లా కార్యదర్శి నాగేంద్ర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పెన్షన్లు విడుదల చేయాలి ఏలూరు జిల్లా

## కలెక్టరేట్ వద్ద దళిత సేన ధర్నా

**దెందులూరు జులై 29 నవభూమి ::** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన వారికి సంక్షేమ పెన్షన్లను విడుదల చేయాలని ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద దళిత సేన ఆధ్వర్యంలో భారీ ధర్నా చేశారు ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన వారికి సంక్షేమ పెన్షన్లు అయినా వృద్ధాప్య పెన్షన్లు వితంతు పెన్షన్లు డప్పు కళాకారుల పెన్షన్లు చెప్పులు కుట్టే చర్మకారు పెన్షన్లు దివ్యాంగులు పెన్షన్ లో వెంటనే విడుదల చేయాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు రాష్ట్రంలోని పెరుగుతున్న నిత్యవసర ధరలు వల్ల వీరి యొక్క జీవన విధానం చాలా కష్టంగా ఉన్నదని వెంటనే వీరి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు గాను అర్హులైన వారికి సంక్షేమ పెన్షన్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అనంతరం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి గౌరవ కలెక్టర్ గారి ద్వారా వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ శ్రీదాత్రి రెడ్డి గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాలు జయసుధ పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు చిలి మోహనరావు ఏలూరు జిల్లా దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ తూర్పుగోదావరి జిల్లా దళిత సేన గౌరవాధ్యక్షులు దొండపాటి మాణిక్యాలరావు ఏలూరు జిల్లా దళిత సేన ప్రధాన కార్యదర్శి లక్క పాము చంటి ఏలూరు జిల్లా కార్యదర్శి పింగుల ఈదియా ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి రవికుమార్ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అధ్యక్షులు దూలపల్లి సత్తయ్య తాడేపల్లిగూడెం అధ్యక్షులు కిలాడి రవి చింతలపూడి పట్టణ అధ్యక్షులు కార్తీక్ ఏలూరు జిల్లా దళిత సేన మహిళా కార్యదర్శి ముత్యాల ఝాన్సీ లక్ష్మి అమ్మపాలెం గ్రామ అధ్యక్షులు పనమాల మల్లేశ్వరి పెంటపాడు మండల అధ్యక్షులు చదలవాడ శ్రీనివాసరావు గోపాలపురం అధ్యక్షులు శనగల కృష్ణ ఉపాధ్యక్షులు భీమడోలు చంద్రయ్య మండల అధ్యక్షులు అప్పారావు నల్లజర్ల మండల అధ్యక్షులు తొండపాటి సువర్ణ రాజు మరియు దళిత సేన కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు






## క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల ప్రభావం జీవితాంతం బాధను మిగులుస్తుంది



**బాపట్ల - నవభూమి :**క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల ప్రభావం జీవితాంతం బాధను మిగులుస్తుందనీ, యువత మనోధైర్యాన్ని కోల్పోకూడదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. ఆత్మహత్య చేసుకునేందుకు ఇంటి నుండి వెళ్లిపోయిన యువతిని రక్షించి క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు మేదరమెట్ల పోలీసులు మంగళవారం అప్పగించారు. వివరాలలోకి వెళితే కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామానికి చెందిన 25 సంవత్సరాల వయస్సు గల యువతి తను ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకునేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకుని సూసైడ్ నోట్ రాసి తన సెల్ ఫోన్ ను కూడా ఇంటిలోనే వదిలి వెళ్ళిపోయినది. సూసైడ్ నోట్ ను చూసిన యువతి తల్లిదండ్రులు మేదరమెట్ల పోలీస్ స్టేషన్ కు వచ్చి రిపోర్ట్ ఇచ్చినారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో మేదరమెట్ల ఎస్సై వారి సిబ్బందిని వివిధ బృందాలుగా ఏర్పాటు చేసి యువతి ఆచూకీ కోసం గాలించారు. ఆమె వెళ్ళిన మార్గంలోని సీసీ కెమెరాలు పరిశీలిస్తూ వెళ్లగా ఆమె గుంటూరు వైపు వెళ్ళిన బస్సు ఎక్కినట్లు గుర్తించారు. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు ఆ మార్గంలోని మార్టూరు, చిలకలూరిపేట, గుంటూరు, విజయవాడ వంటి పలు బస్టాండ్లలో వెతికినారు. సిసి కెమెరాల ఆధారంగా ఆమె విజయవాడ బస్టాండ్ లో దిగినట్టు గుర్తించిన మేదరమెట్ల ఎస్సై రఫీ, వారి సిబ్బంది బస్టాండ్ పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీ చేసి యువతిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మేదరమెట్ల ఎస్సై యువతిని విచారించగా ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకునేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో మనస్థాపం చెంది విజయవాడ లోని కృష్ణా నదిలో దూకి (లేదా) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకుని బస్సులో విజయవాడ వచ్చినట్లు తెలిపింది. అంతట ఎస్సై యువతికి సర్ది చెప్పి క్షేమంగా మేదరమెట్లకు తీసుకొని వచ్చారు. అద్దంకి రూరల్ సిఐ మల్లికార్జున రావు, ఎస్ఐ రఫీ లు యువతికి, యువతి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి ఆమెను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించినారు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే వేగంగా స్పందించి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో ఇంటి నుండి వెళ్లిపోయిన యువతిని క్షేమంగా తమ చెంతకు చేర్చడంతో ఆమె కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ యంత్రంగానికి, మేదరమెట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఆమెను ప్రాణాలతో చూడలేము అనుకున్న తరుణంలో పోలీసులు క్షేమంగా ఆమెను తీసుకురావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల ప్రభావం జీవితాంతం బాధను మిగులుస్తుందన్నారు. ప్రేమ, పెళ్లి వంటి జీవన కీలక నిర్ణయాలు ఒకే క్షణంలో తీసుకునే అంశాలు కావని, సమగ్ర ఆలోచన, సమన్వయం, సానుభూతితో కూడిన పరస్పర అవగాహన అవసరమన్నారు. కుటుంబ సభ్యుల అభిప్రాయాలు, సూచనలు కూడా వినాలని, అదే విధంగా, కుటుంబ సభ్యులు కూడా యువతీ యువకుల భావాలను గౌరవించాలని సూచించారు. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒక్క నిమిషం ఆలోచించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ లైనా 112/100 లకు ఒక్క మెసేజ్ పంపండి (లేదా) ఒక్క ఫోన్ కాల్ చేస్తే పోలీస్ శాఖలోని మహిళా సిబ్బంది, శక్తి బృందాలు మీకు మద్దతుగా ఉంటారన్నారు. సమస్యల పరిష్కారానికి ఆత్మహత్య మార్గం కాదు, అది సమస్యలపై ఓటమి లాంటి నిర్ణయమని, సమస్యలు తాత్కాలికమైనవే అయినా, ఆత్మహత్య శాశ్వత నష్టాన్ని కలిగిస్తుందని గ్రహించాలన్నారు. వేగంగా స్పందించి సాంకేతికను వినియోగించుకుంటూ మహిళను గుర్తించి క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన మేదరమెట్ల పోలీస్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ల

## కోనసీమలో కొబ్బరి బోర్డు ఉత్పత్తి సంస్థలు నెలకొల్పండి

### పార్లమెంట్‌లో కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం. జులై30. (నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జీవనోపాధిగా సాగుతున్న కొబ్బరి పంటల ఉత్పత్తుల ద్వారా రైతులకు మేలు చేసేందుకు జిల్లాలో కొబ్బరి ఉత్పత్తి బోర్డుల సంస్థలు నెలకొల్పాలని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పార్లమెంట్ లో సభాపతిని కోరినట్లు ఆయన మంగళవారం నవ భూమి కి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో అనేక జిల్లాల్లోను ముఖ్యంగా కోనసీమలో కొబ్బరి సాగు గ్రామీణ ప్రజలకు జీవనోపాధికి వెన్నెముక లాంటిదనారు. ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం కొబ్బరి ఉత్పత్తిలో దాదాపు సగం వాటా కోనసీమదేనని అన్నారు. అనేక జిల్లాల్లో గణనీయ స్థాయిలో ఉత్పత్తి ఉన్నప్పటికీ రైతులు తమ ఉత్పత్తులను పూర్తి విలువను పొందడానికి స్థానికంగా అవసరమైన మద్దతు లేదన్నారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటైన కొబ్బరి ఉత్పత్తిదారు ల సంఘాలు సిపిఎస్ సామాఖ్యలు సిపిఎఫ్ మరియు కంపెనీలు సిపిసి మార్కెటింగ్,వ్యయ సామర్థ్యం, ఉత్పత్తి విలువను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత అయిదు సంవత్సరాలలో కేవలం సీపీఎస్ లు మాత్రమే నమోదు చేయబడ్డాయని ప్రస్తుతం వాటిలో ఒక్కటి కూడా పనిచేయడం లేదన్నారు. 2019 నుండి ఒక్క సీపీఎఫ్,సీపీసీ కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు. అందుచేత కొబ్బరి రైతులు పూర్తి స్థాయిలో ఆదాయం పొందలేక పోతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కొబ్బరిచెట్ల పైనే వేలాదిమంది ప్రజలు కార్మికులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి అభివృద్ధి బోర్డు సంస్థలను ఏర్పాటు చేసి విధంగా చర్యలు తీసుకుంటే కొబ్బరి రైతుల ఆదాయం పెంచడంతో పాటుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుంటుందని సభాపతిని ఎంపీ హరీష్ కోరారు.

## బీజేపీలో చేరిన గురురాజ్ దేశాయ్



**ఎమ్మిగనూరు, జూలై 29 (నవభూమి న్యూస్ ):**ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సమక్షంలో దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ తో పాటు అనుచరులు 300 మంది బీజేపీలో చేరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మంగళవారం దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ ను పార్టీ బిజెపి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నందవరం మండలం దేశయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశయ్ అన్నారు.కర్నూలు మౌరిన్ హాల్ నందు ఏర్పాటుచేసిన బిజెపి విస్తృతస్థాయి సమావేశములో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి వి యన్ మాధవ్,జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నందవరం మండలం నుండి 30 వాహనాల ద్వారా 300 మంది కార్యకర్తలతో కర్నూలుకి చేరుకొని పార్టీలో చేరినట్టు తెలిపారు.మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామలు అభివృద్ధి చెందాయని తెలిపారు.ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలము బజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు.బిజెపి అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని తెలిపారు.వారి అడుగుజాడల్లో నడుస్తూ మండల ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, రాఘవేంద్ర దేశాయ్, ఎస్సీ కాలనీ కల్లెల శివ, దానియేలు, దాస్, ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ శివ, వాల్మీక నాయకులు తోట పండు, మైనార్టీ నాయకులు సుభాన్, అబ్బల్, నాగలదిన్నె గ్రామం నుండి జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ వీరేష్, మాచాపురం, హాలహర్వి, మిట్టసోమాపురం గ్రామాల నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ నష్టపరిహారం తీసుకున్న భూస్వాముల భూములు స్థానిక ఆదివాసీలకే దక్కాలి



**విఆర్పురం నవభూమి:** 2010లో పోలవరం భూ నష్ట పరిహారం తీసుకున్న స్థానికేతర గిరిజనేతర భూస్వాముల భూములు గ్రామాలు ఖాళీ చేసేనాటికి సాగు చేసుకునే హక్కు ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక నిరుపేద ఆదివాసీలకే ఉన్నదని , ఆ భూములను ఆదివాసీలు సాగు చేస్తారని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు విఆర్ పురం మండలం చొక్కనపల్లి గ్రామంలో తోడం రాజు, ఆత్మకూరి కాంతారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల క్రితం భూ నష్టపరిహారం తీసుకొన్నారని,ఆ భూమిని నేటికీ 20 వేల నుంచి 25 వేల వరకు స్థానికంగా ఉన్న గిరిజనేతర భూస్వాములకే కౌలుకి ఇస్తూ లక్షల రూపాయలు ఏజెన్సీ ప్రాంతంలో అడ్డంగా దొబ్బుతున్నారని దీనిపై చర్య తీసుకోవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారని, అందుకే ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామాలు ఖాళీ చేసే వరకు ఆ భూములను స్థానిక ఆదివాసీలే సాగు చేసుకోవాలని భూ ఉద్యమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆదివాసీలంతా ఐక్యంగా భూమిని సాగు చేసుకుని వచ్చిన ఆదాయాన్ని సమానంగా తీసుకోవాలని ఆదివాసీలను కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు సున్నం సీతమ్మ, సోడి. చిన్న బూబమ్మ, వార్డు సభ్యులు గొంది ధారయ్య,రైతు సంఘం నాయకులు పంకు.సత్తిబాబు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు గుంజ కన్నయ్య, వల్ల శు భలగ్నం రెడ్డి, సోడి. మల్లయ్య, కోట్ల రాజిరెడ్డి, ముర్ల రామిరెడ్డి, సూట్రు సత్యానందం రెడ్డి, తోడం.పోసి బాబు, తోడం వెంకటేష్, మధుబాబు, సోడి శ్రీను రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధిగా సేవలు అందించటంలో కౌన్సిలర్ ఇమ్మడిశెట్టి అంకమ్మ రావు ఆదర్శప్రాయుడు

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల – నవభూమి :** అనారోగ్య కారణాలతో ఆకస్మాత్తుగా స్వర్గస్తులైన బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టిపాలెం కు చెందిన మాజీ కౌన్సిలర్ ఇమ్మడిశెట్టి అంకమ్మ రావు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సీనియర్ నాయకులు చాపల సుబ్రహ్మణ్యం, మొఖమటం శ్రీనివాసరావు, పిన్నిబోయిన నాగరాజు , ఇమ్మడిశెట్టి విశ్వనాథ్, మిరియాల సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## 31న అనంతపురం నలందా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**అనంతపురం, జులై 29 నవభూమి :**అనంతపురం నగరంలోని నలంద డిగ్రీ కళాశాలలో జూలై 31వ తేదీన ఏపీ ఎస్ ఎస్ డి సీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి పివి.ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 13 ప్రముఖ కంపెనీలు పాల్గొనబోతున్నాయని, ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాబ్ మేళాకి సంభందించిన వివరాలకు 8317520929 నెంబర్ సంప్రదించాలని తెలిపారు.

## సిఆర్జెడ్ నిబంధనల ఉల్లంఘిస్తే చర్యలు

**బాపట్ల – నవభూమి :** బాపట్ల మండలం అడవిపాలెం వద్ద "సి మౌత్" ప్రాంతంలో తీరప్రాంత నియంత్రణ (సి ఆర్ జెడ్ ) నిబంధనలను ఉల్లంఘించి జరిగిన ఆక్రమణపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హెచ్చరించారు. ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్లో సిమౌత్ జాయింట్ యాక్షన్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఇందులో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డీఎస్పీ రామాంజనేయులు, ఎమ్మార్వో సలీమా, రెవెన్యూ, ఫిషరీస్, డ్రైనేజ్, పోలీస్, మైనింగ్,సి ఆర్ జెడ్ తదితర శాఖల అధికారులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సి మౌత్ను ఎల్–ఆకారంలో పునరుద్ధరించేందుకు అవసరమైన విస్తీర్ణాన్ని గుర్తించేందుకు సంబంధిత శాఖలు సర్వే నిర్వహించి నివేదికను తక్షణమే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.సి ఆర్ జెడ్ పరిధిని సూచిస్తూ ఏర్పాటుచేసిన జెండాలను తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులపై విచారణ జరిపి, అలాగే నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. తీరప్రాంతాల్లో ప్రకృతి సమతుల్యతకు భంగం కలిగించే ఏవైనా అక్రమ నిర్మాణాలపై జిల్లా యంత్రాంగం తీవ్రంగా స్పందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



### సిఆర్ఆర్ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా

## భారతరత్న జేఆర్డి టాటా జయంతి

◆ ఎంబీఏ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గారపాటి చౌదరి

**దెందులూరు జూలై 29 నవభూమి :** నేడు కష్టపడి చదివిన విద్యార్థులే రేపు బంగారు భవిష్యత్తును నిర్మించగలరని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యాపారవేత్త గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. భారతదేశపు ధార్మనిక పారిశ్రామికవేత్త, భారతరత్న జే.ఆర్. డి టాటా జయంతి పరిష్కరించుకొని ఏలూరు శ్రీరామ్ నగర్ లోని తపన ఫౌండేషన్ కార్యాలయం వద్ద మంగళవారం సి ఆర్ ఆర్ కాలేజీ ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గారపాటి చౌదరి మాట్లాడుతూ యువతరం తాము ఎంచుకున్న రంగంలో వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ కష్టపడి, ఇష్టపడి పనిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను జోడించినప్పుడే జీవితంలో విజయాలను పొందే అవకాశం దక్కుతుందన్నారు. వ్యాపార రంగంలో ఎదిగేందుకు ఎంబీఏ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు గారపాటి చౌదరి సమాధానం ఇచ్చారు. తన జీవితంలో వ్యాపార రంగంలో ఎదుర్కొన్న ఒడిదిడుకులను విద్యార్థులకు వివరించారు. దేశంలో జె.ఆర్.డి. టాటా పారిశ్రామిక రంగంలోను, విమానయాన రంగంలోను తొలి అడుగులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు అని కొనియాడారు. 1932లో టాటా ఎయిర్లైన్సను స్థాపించడం ద్వారా భారతదేశానికి సివిల్ ఏవియేషన్ను పరిచయం చేసిన మహనీయుడని, ఆయన టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసర్చ్, టాటా మెమోరియల్ హాస్పిటల్, టీసీఎస్, టాటా మోటార్స్ వంటి ఎన్నో సంస్థలను స్థాపించారని ఇవి నేటికీ దేశానికి సేవలందిస్తున్నాయి ఆయన గారపాటి చౌదరి తెలిపారు.జె.ఆర్.డి టాటా ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తులో మంచి వ్యాపార, పారిశ్రామికవేత్తలు గా ఎదగాలని, అందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా కష్టపడాలని విద్యార్థులకు గారపాటి చౌదరి సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఆర్ కాలేజీ ఎంబీఏ హెచ్ ఓ డి డాక్టర్ కె.వి. శ్రీధర్, ఈవెంట్ కోఆర్డినేటర్స్ ఎన్. సతీష్, ఈ. కవిత , ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.






### దళితుల భూముల ఆక్రమించుకోవడానికి

## కులం అడ్డు రావట్లేదా?

◆ హైకోర్టు న్యాయవాది శివరామ కృష్ణ



**అనంతపురం, జూలై 29, నవభూమి బ్యూరో:** రాష్ట్రంలో దళిత గిరిజనులు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వాలు దళిత గిరిజనులకు వ్యవసాయ భూములు ఇవ్వడం జరిగినది అయితే గత కొన్ని సంవత్సరాల నుండి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం వల్ల లేదా ఆర్థికంగా సామాజికంగా బలహీనలైన వారి భూములను ఆక్రమించుకోవడం ఆక్రమించుకున్న భూములు రాజకీయ పలకబడితో అధికార బలముతో రికార్డులు మార్చుకొని దళిత గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్న పరిస్థితులు నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కోకొల్లోలుగా చూస్తున్నాం ఈ పరిస్థితులు గత ఐదు సంవత్సరాల నుండి మరీ ఎక్కువగా ఉండటం ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ ప్రాంతంలో వేల సంఖ్యలో దళిత గిరిజన భూములు ఇతర అగ్ర వర్గాల ఆక్రమించుకోవడం జరిగినది ఈ విషయంలో దళిత గిరిజనులు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ఆర్డీవో ఆఫీస్ చుట్టూ కలెక్టర్ ఆఫీస్ చుట్టూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ వారి భూ సమస్యల సమస్యలుగానే ఉన్నాయి కానీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదు ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ సదస్సులు నిర్వహించినప్పటికీ ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ ఏ ఒక్క భూ సమస్య పరిష్కారం కాకపోగా భూ సమస్యలు అధికమవుతున్నాయి ఈ విషయాలను గమనించిన బహుజన చైతన్య వేదిక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత గిరిజన భూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఉద్దేశంతో ఈరోజు అమరాపురం మండల కేంద్రం నందు స్మృతి వనంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ పత్రికా సమావేశం నందు వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాయవాది హైకోర్టు,శివరామకృష్ణ మాట్లాడుతూ దళిత గిరిజన భూములను ఎవరైతే భూ అక్రమాలకు పాల్పడుతున్నారో దళిత భూముల ఆక్రమించుకోవడంలో వారికి కులం అడ్డు రావట్లేదా, దళిత మహిళలను తాకడానికి వారికి కులం అడ్డు రావట్లేదా, దళిత సంపదలు దోచుకోవడానికి కులం అడ్డు రావట్లేదా, దళితులను రాజకీయంగా ఉపయోగించుకోవడంలో కులం అడడ్డు రావట్లేదా, ఈ రకంగా దళితులను అన్ని రకాలుగా ఉపయోగించుకుంటున్న అగ్రవర్గాల వారు ఈరోజు సామాజికంగా వివక్షత చూపడం ఎంతవరకు సమంజసం అని మీకు మానవీయ విలువలు ఉన్నాయని ఈ పత్రికా సమావేశం సందర్భంగా అగ్రకులాల వారిని ప్రశ్నించడం జరిగినది.మీకు ఏమాత్రం మానవత్వం ఉన్న దళితులకు సంబంధించిన భూములు విషయంలో కలగజేసుకోరని మానవత్వం మరిచిన వారే దళిత గిరిజన భూముల ఆక్రమించుకుంటున్నారని ఈ సందర్భంగా అగ్రవర్ణాల వారిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా అమరాపురం మండలం కకేంకేరా గ్రామానికి చెందిన నిరుపేద దళిత మహిళ లలితమ్మకు సంబంధించిన భూ రికార్డులు మార్చేసి ఆమె భూమిని ఆక్రమించుకున్న విషయాన్ని వివరించడం జరిగినది ఇటువంటి నిరుపేద మహిళలకు సంబంధించిన భూములు ఆక్రమించుకోవడం బహుజన చైతన్య వేదిక తీవ్రంగా ఖండిస్తున్నాదని ఇటువంటి వారి సమస్యలు పరిష్కరించే అంతవరకు వీరికి అండగా బహుజన చైతన్య వేదిక అండగా నిలబడుతుందని హామీ ఇవ్వడం జరిగినది అంతేకాకుండా గౌరవ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రిటైర్డ్ హైకోర్టు జడ్జి అధ్యక్షతన ఒక కమిషన్ ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలో ఎవరి భూములు అన్యాక్రాంతమైనాయో, ఎవరి భూముల ఆక్రమణ గురైనయో, ఎవరు భూములు రికార్డులు మార్చి వేసినారో అటువంటి వారికి ఈ కమిషన్ విచారణ చేసి వీలైనంత త్వరగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన చైతన్య వేదిక డిమాండ్ చేయడం జరిగినది అలా చేయలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన చైతన్య వేదిక ఉద్యమం చేయబడుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్, రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ అమరాపురం నారాయణప్ప, శ్రీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు కోనాపురం మారుతి, మరియు మడకశిర తాలూకా గౌరవాధ్యక్షులు జేకే మూర్తి, కేంచప్ప, ప్రసాద్, తాలూకా అధ్యక్షుడు ఆటో తిప్పయ్య, ఉపాధ్యక్షుడు శంకర్, మీడియా కోఆర్డినేటర్ సిద్దేశ్వర్, పెనుగొండ మండల యూత్ లీడర్ శేఖర్,అమరాపురం మండల్ అధ్యక్షుడు సురేష్ తదితరులు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు

### అంతర్వేది నరసింహస్వామి భూములు త్వరతగతిన

## రీసర్వే చేయాలి: జెసిటి నిశాంతి

**అమలాపురం.జూలై 29 (నవభూమి ప్రతినిధి):** అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన భూముల రీ–సర్వే ప్రక్రియను వేగవంతం గా చేయాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ఆదేశా లు జారీ చేశారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా రెవెన్యూ అధికారి, దేవాదాయ శాఖ అధికారు లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాల కులతో కలిసి రీ–సర్వే పురోగతిపై సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేవస్థాన భూముల రీ–సర్వే ఆలస్యం కావడంపై భక్తుల నుండి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కేశవదాసు పాలెం, అంతర్వేది, శృంగ వరపాడు గొంది గ్రామాలలో మొత్తం 895 ఎకరాల భూమి దేవస్థానా నికి చెందినదని చెప్పారు. ఇందులో 726 ఎకరాలు కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులు, వ్యవసా య భూములుగా ఉండి వివిధ రకాల అద్దెలు మరియు లీజుల ద్వారా ఆదాయం లభిస్తోందని దేవస్థానం ఈవో వెల్లడించినట్లు ఆమె పేర్కొన్నారు. మిగిలిన 139 ఎకరాలు దేవస్థానం ప్రత్యక్ష ఆధీనంలో ఉన్నాయని తెలిపారు.ఈ భూముల్లో 500 ఎకరాల రీ–సర్వే ఇంకా పెండింగ్లో ఉందని చెప్పారు. దేవస్థాన అధి కారులతో కలిసి అద్దెలు, లీజుల చెల్లింపుల అంశా లపై కూడా సమీక్షించారు. గతంలో భూములపై వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు స్థితి తదితరాలను కూడా ఆమె ఆరా తీశారు.ఈ నేపథ్యంలో, రాబోయే ఆగస్టు 5న నిర్వహించను న్న రెండో సమీక్ష సమావేశా నికి, భూముల మొత్తం వివరాలు, లీజు డాక్యు మెంట్లు, ఖాళీ భూముల విస్తీర్ణం, ఆక్రమణలు, గత నిర్ణయాల అమలు పరిస్థి తులపై సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆమె అధికారు లను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవో కె. మాధవి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ, సర్వే ఎ.డి. కె. ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై విద్యార్థులకు అవగాహన





**బాపట్ల – వభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు, శక్తి బృందాలు సంయుక్తంగా జిల్లాలోని పాఠశాలల, కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి, సైబర్ నేరాల గురించి, శక్తి యాప్ ఉపయోగాల గురించి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి, మహిళా సంబంధిత చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించే వారి నుండి రక్షణ కల్పించాలంటే ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అనే దాని గురించి బాలికలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థినులకు అర్థమయ్యే రీతిలో డెమో ప్రదర్శించి సరైన, అసహజ స్పర్శల మధ్య తేడాను వివరించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు బ్యాడ్ టచ్ చేయటానికి ప్రయత్నిస్తే వెంటనే ఉపాధ్యాయులకు గాని, తల్లిదండ్రులకు గాని, పోలీస్ వారికి గాని తెలియజేస్తే వారికి వెంటనే సాయం అందుతుందన్నారు. సామాజిక మాధ్యమాలు, ఆన్లైన్ గేమ్స్, మోసపూరిత లింకులు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం వంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, డిజిటల్ భద్రతపై జాగ్రత్తలు తెలియజేశారు. డ్రగ్స్ వినియోగించడం వలన శారీరక, మానసిక ఆరోగ్యంపై చూపే దుష్ప్రభావాలు, భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. మహిళలపై వేధింపులు, లైంగిక దాడులు, బాల్యవివాహాల నిరోధక చట్టాలు వంటి అంశాలపై చట్టపరమైన సమాచారం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణ సహాయం పొందే సాధనంగా శక్తి యాప్ ను వివరించారు. శక్తి యాప్ ఏ విధంగా ఉపయోగించాలి, ఏ విధంగా ఇన్స్టాల్ చెయ్యాలి అనే విషయాలను వివరించడమే కాకుండా శక్తి యాప్ ను ఎలా పని చేస్తుందో అందరికీ అర్థమయ్యే విధంగా (ఎస్ ఓ ఎస్ ) విధానాన్ని పోలీస్ అధికారులు వివరించారు.

## ఆగష్టు 1,2వ తేదీలలో పింఛన్ల పంపిణీకి చర్యలు



**అనంతపురం జులై, 29 నవభూమి :**ఆగష్టు 1వ తేదీ మరియు 2వ తేదీలలో 2,60,156 పింఛన్లతో పాటు కొత్తగా మంజూరయిన 4509 వితంతు పింఛన్లు పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో యన్.టి.ఆర్ భరోసా పింఛనులలో భాగంగా ప్రతి నెల విడుదల చేసే పింఛన్లతో పాటు (ఏప్రిల్' 2019 నుండి జులై 2025 వరకు) కుటుంబ యజమాని పింఛను పొందుతూ మరణించినట్లయితే భార్యకు స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా వితంతు పింఛన్లు 4509 పింఛన్లు మంజూరు కొరకు ఎం పి డి ఓ లు మున్సిపల్ కమిషనర్లు ఆమోదించడం జరిగిందని, కుటుంబాన్ని పోషించే పింఛను పొందే వ్యక్తి మరణిస్తే జీవిత భాగస్వామి కేటగిరీ కింద నెలకు రూ.4,000/– మంజూరు చేయబడిన పైన పేర్కొన్న 4509 వితంతు పెన్షన్ లబ్దిదారులకు గాను రూ.1,80,36,000 (అక్షరాలా ఒక కోటి ఎనబై లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు) 2025 ఆగష్టు 1 మరియు 2 తేదీలలో (రెండురోజులు) చెల్లించబడతాయన్నారు. ప్రతి నెల విడుదల చేసే నెలవారి పింఛన్లు 2,60,156 మొత్తము రూ.113.87.83.500/–(అక్షరాల ఒక వంద పదుమూడు కోట్ల ఎనభై ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల రూపాయలు) మరియు కొత్తగా మంజూరు అయిన వితంతు పింఛన్లు కలిపి మొత్తం 2,64,665 కు గాను రూ.115,68,19,500/– (అక్షరాల ఒక వంద పదిహేను కోట్ల అరవై ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల రూపాయలు) ఈ పెన్షన్ మొత్తాన్ని 2025 జూలై 31వ తేదీన సంబంధిత గ్రామ/వార్డ్ సచివాలయ పెన్షన్ ఖాతాకు సర్దుబాటు చేయబడతాయన్నారు. కావున జిల్లాలోని అందరు ఎం పీడి ఓ మున్సిపల్ కమీషనర్లు 31.07.2025 న నగదు విత్ డ్రా చేసుకుని 01.08.2025 02.08.2025న చెల్లింపులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆ ప్రకటనలో తెలియచేయడమైనది.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సియం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**కాశినాయన జులై 29 (నవభూమి)** కలసపాడు మండలం ఎగువ రామాపురం గ్రామానికి చెందిన తవ్వ వెంకటరమణయ్య గారి భార్య తవ్వ పద్మావతి కి 61000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతో మందికి వైద్య నిత్యం కొంత వరకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగ పడుతుంది అన్నారు. పార్టీ కార్యకర్తలకు , సామాన్య ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమం లో ఎగువ రామాపురం తెలుగుదేశం యువ నాయకులు మాజీ ఆయకట్టు ప్రెసిడెంట్ బాసిరెడ్డి వీరారెడ్డి, మాజీ ( డీలర్ )రసూల్, పాల్గొన్నారు



